# సాక్షి అనకాపల్లి

మంగళవారం, 16, జూన్, 2026

సెజ్ వన్ స్టాప్ సెంటర్ ఆవరణలో యోగా చేస్తున్న కలెక్టర్ విజయ కృష్ణన్

## మానసిక ఉల్లాసానికి యోగా దోహదం

- కలెక్టర్ విజయకృష్ణన్
- సెజ్‌లో ఘనంగా యోగా దినోత్సవం

అచ్యుతాపురం రూరల్ : యోగా సాధన ద్వారా శరీర దారుఢ్యంతో పాటు మానసిక ఉల్లాసం పెంపొందించుకోవచ్చునని కలెక్టర్ విజయకృష్ణన్ అన్నారు. సోమవారం అచ్యుతాపురం సెజ్ వన్ స్టాప్ సెంటర్ ఆవరణలో 12వ అంతర్జాతీయ యోగా దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కలెక్టర్‌తో పాటు జాయింట్ కలెక్టర్ శౌర్యమాన్ పటేల్ పాల్గొని యోగా విశిష్టతను వివరించారు. యోగా మనిషి ఆరోగ్యంగా జీవించడానికి ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. ఎన్నో వ్యాధులను అరికట్టవచ్చున్నారు. రోజూ యోగం చేయడం వల్ల మానసిక ఒత్తిడిని తగ్గించుకోవచ్చున్నారు. యోగా భారతదేశం ద్వారా ప్రపంచానికి అందిన గొప్ప వరం అని అన్నారు.

# మొదలైంది సర్

- ప్రత్యేక ఓటర్ల జాబితా సమగ్ర సవరణ ప్రారంభం
- సామాన్యుడికి ఫారం-2 శిరోభారం!
- జులై 14 వరకు బీఎల్‌ఓల ఇంటింటి సర్వే..
- మ్యాపింగ్ కాకపోతే ఓటు గల్లంతే
- జిల్లాలో 89.05 శాతం మ్యాంపింగ్ పూర్తి
- జిల్లాలో ఇంకా 1.42 లక్షల మంది పెండింగ్
- జులై 21న ముసాయిదా.. సెప్టెంబర్ 22న తుది జాబితా విడుదల

నర్సీపట్నం మున్సిపాలిటీ పరిధిలో రామారావుపేట బూత్ నెం.177లో ఫారాలు పంపిణీ చేస్తున్న దృశ్యం

సాక్షి, అనకాపల్లి : రాష్ట్రంలో ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (సర్) కార్యక్రమం అనేక రకాల ప్రజల్లో భీతిని ఉత్పన్నం రేపుతోంది. ఒకవైపు రాజకీయ పార్టీలు తమ అనుకూల ఓట్లు పోకుండా, ప్రత్యర్థుల ఓట్లను తుడిచేసేందుకు వ్యూహాలు రచిస్తుంటే.. మరోవైపు క్షేత్రస్థాయిలో సామాన్య ఓటర్లలో ఈ ప్రక్రియపై కనీస అవగాహన లేక పోవడం ఆందోళన కలిగిస్తోంది. ముఖ్యంగా నిరక్షరాస్యులు, రోజువారీ కూలీలకు 'ఫారం-2' నింపడం పెద్ద తలనొప్పిగా మారింది. ఈ అవగాహన లోపం వల్ల చేలాది మంది అర్హులైన సామాన్యులు తమ ఓటు హక్కును కోల్పోయే ప్రమాదం ఉందని రాజకీయ విశ్లేషకులు హెచ్చరిస్తున్నారు. ముసాయిదా జాబితా ప్రచురణ తర్వాత పాత జాబితాతో అనుసంధానం కాని వారికి ఓటర్ నమోదు అధికారి (ఈఆర్‌ఓ) నోటీసులు జారీ చేస్తారు. అయితే, ముసాయిదా జాబితాలో పేరున్న వ్యక్తిపై విచారణ జరుపుకుండా, వారికి న్యాయ సమ్మతమైన అవకాశం ఇవ్వకుండా పేరును తొలగించే ప్రసక్తే లేదని అధికారులు స్పష్టం చేస్తున్నారు.

**ఇంటింటికీ బీఎల్‌ఓలు**

ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు జిల్లా యంత్రాంగం సవరణ షెడ్యూలును ఖరారు చేసింది. ఈనెల 15 నుం చి బూత్ స్థాయి అధికారులు (బీఎల్‌ఓలు) ప్రతి ఇంటికీ తిరిగి ఎన్యూమరేషన్ (గణన) ప్రక్రియ ప్రారంభించారు. బీఎల్‌ఓలు ప్రతి ఓటరుకు 'ఇన్ దూపికేట్' (రెండు ప్రతులు) ఓటర్ ఫారాలను అందిస్తారు. ఫారం ఎలా నింపాలో వివరించి, పూర్తి చేసిన తర్వాత ఒక ఫారాన్ని వారి తీసుకుని, రెండో దాన్ని ఓటరుకు రశీదుగా ఇస్తారు.బీఎల్‌ఓలు వచ్చినప్పుడు ఇళ్లకు తాళాలు ఉంటే (డోర్‌లాక్) ఫారాలను అక్కడే ఉంచి వెళ్తారు. గరిష్టంగా మూడు సార్లు సదరు ఇంటిని సందర్శిస్తారు. ఓటర్లు ఈ ఫారాలను ఆన్‌లైన్ ద్వారా డౌన్‌లోడ్ చేసుకుని, నింపి, తిరిగి అప్‌లోడ్ చేసి బీఎల్‌ఓకు అందజేయాల్సి ఉంటుంది.

**మ్యాపింగ్ కాకపోతే 'ఓటు' గల్లంతే!**

జాబితాలో పేరు ఉన్నంత మాత్రాన సరిపోదు.. ఓటర్లంతా విధిగా 'మ్యాపింగ్' పూర్తి చేసుకోవాలి. జిల్లాలో మొత్తం 13,02,389 మంది ఓటర్లు ఉండగా.. ఇప్పటివరకు 89.05 శాతం (11,59,842 మంది) మ్యాపింగ్ పూర్తయింది. ఇంకా 10.95 శాతం మంది (1,42,547 మంది) మ్యాపింగ్ కావాల్సి ఉంది. వీరంతా తక్షణమే సంబంధిత బీఎల్‌ఓను సంప్రదించి మ్యాపింగ్ చేయించుకోవడంతో పాటు ఫారం పూర్తి చేసి ఇవ్వాలి. లేనిపక్షంలో ఓటు హక్కు కోల్పోవాల్సి వస్తుంది. దీనికోసం అధికారులు ప్రత్యేక డ్రైవ్ నిర్వహించనున్నారు.

**తొలిగింపుల వేట.. 10 శాతం ఓట్లు మాయం?**

ఓటర్ల జాబితాను ప్రక్షాళన చేసేందుకే 'సర్' కార్యక్రమాన్ని వ్యూహాత్మకంగా అమలు చేస్తున్నారనే విమర్శలు వస్తున్నాయి. చనిపోయిన వారు, ఒకే వ్యక్తికి రెండు చోట్ల ఓట్లు ఉన్నవారు (డబుల్ ఓట్లు), శాశ్వతంగా వలస వెళ్లిన వారి పేర్లను తొలగించడమే ఈ ప్రక్రియ ముఖ్య ఉద్దేశం. అయితే ఈ క్రమంలో అర్హత గల్గిన వ్యక్తుల పేర్లు కూడా అనర్హత జాబితా నుంచి కనీసం 10 శాతం వరకు అర్హులైన, నజీవంగా ఉన్న ఓటర్ల పేర్లు కూడా మాయమయ్యే ముప్పు పొంచి ఉందని క్షేత్ర స్థాయి పరిశీలకులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

**తొలి రోజు మందకొడిగా...**

జిల్లాలో ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ(సర్) కార్యక్రమం తొలి రోజు మందకొడిగా సాగింది. బూత్ స్థాయి అధికారులు(బీఎల్‌ఓలు) ఇంటింటికి వెళ్లి ఎన్యూమరేషన్ ఫారాలను పంపిణీ చేయడానికి ఆసక్తి చూపించలేదు. మాజీ సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ఫారాలతో ఎన్నీ వర్గ మహిళకు హోం మంత్రిగా ఇవ్వడంతోనే ఇవ్వుడు చంద్రబాబు ప్రభుత్వంలో అని హిత్యత పరిశ్రమ. మాజీ సీఎం జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో ఎన్నీ వర్గ మహిళకు హోం మంత్రిగా ఇవ్వడంతోనే ఇవ్వుడు చంద్రబాబు ప్రభుత్వంలో అని

## 'సర్' కీలక షెడ్యూల్ ఇదే

**జూన్ 15 నుంచి జులై 14 :** బీఎల్‌ఓల ఇంటింటి సర్వే, సమాచార సేకరణ.

**జులై 21:** ముసాయిదా (డ్రాఫ్ట్) ఓటర్ల జాబితా విడుదల.

**జులై 21 నుంచి ఆగస్టు 20:** ముసాయిదాపై అభ్యంతరాల స్వీకరణ, కొత్త ఓటర్ల దరఖాస్తులు.

**సెప్టెంబర్ 18 లోపు:** అభ్యంతరాలు, ఫిర్యాదుల పూర్తిస్థాయి పరిష్కారం.

**సెప్టెంబర్ 22:** తుది (ఫైనల్) ఓటర్ల జాబితా ప్రకటన.

నర్సీపట్నం పోలింగ్ బూత్ నెంబర్ 203లో సుబ్బాయిడు పాలెంలో ఎన్యుమరేషన్ ప్రక్రియ

దానికి శ్రీకారం చుట్టారు. తొలి రోజు సోమవారం 20 వేలకు పైగా ఫారాలను జిల్లాలో పంపిణీ చేశారు. ఈ ఫారాలను ఓటర్లకు ఇచ్చి కొద్ది రోజుల తర్వాత ఈ ఫారాలను తిరిగి బీఎల్‌వోలు సేకరిస్తారు. జిల్లాలో 13,02,389 మంది ఓటర్లు ఉన్నారు. జిల్లాలో 1,529 పోలింగ్ కేంద్రాలకు 1529 బీఎల్‌ఓలను నియమించారు. బూత్ లెవల్ ఏజెంట్ (బీఎల్‌ఏ)లు కూడా కార్యక్రమంలో పాల్గొన్నారు. 8 గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలకు చెందిన బూత్ లెవల్ ఏజెంటులు కొన్ని చిరియాల్లో పర్యటించారు. ప్రతి పార్టీ నుంచి ఒక వ్యక్తిని పోలింగ్ స్టేషన్‌లో పర్యటించి ఫారాలను బర్తీ చేయడానికి ఓటరుకు సహకారం అందించే అవకాశం ఉంది.

## రేపు గోవాడ సుగర్ ఫ్యాక్టరీ వద్ద ధర్నా

చౌడువాడలో గోడపత్రికను ఆవిష్కరిస్తున్న మోహన్‌రావు, తదితరులు

కె.కోటపాడు : 2024-25 సీజన్‌కు చెరకును గోవాడ సుగర్ ఫ్యాక్టరీకి చెరకును తరలించిన సభ్య రైతులకు చెల్లించాల్సిన రూ.29 కోట్ల బకాయిలను నేటికీ చెల్లించకపోవడం అన్యాయమని రైతు కూలీ సంఘం జిల్లా కార్యదర్శి కోన మోహన్‌రావు అన్నారు. చౌడువాడ గ్రామంలో చెరకు సభ్య రైతులతో కలిసి సోమవారం ఈ నెల 17న గోవాడ సుగర్ ఫ్యాక్టరీ వద్ద చేపడుతున్న ధర్నాకు సంబంధించిన గోడపత్రికను మోహన్‌రావు ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ పంట సాగుకు తెచ్చిన పెట్టుబడి అప్పులను ఫ్యాక్టరీ చెల్లించకపోవడం వల్ల ఆ లుతో పాటు వడ్డీలు పెరిగాయన్నారు. అదే విధంగా 2025-26 కాలానికి ఫ్యాక్టరీ క్రషింగ్‌కు నిలిపివేయడం వల్ల చెరకు సాగు కనుమరుగు కావడంతో పాటు మాదుగుల, రోడవరం నియోజకవర్గాల్లో వేలాది మంది రైతుల జీవనోపాధి దెబ్బతినడమే ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఏడాది జనవరిలో గోవాడ సుగర్ ఫ్యాక్టరీ గేటు వద్ద చెరకు సభ్య రైతులు, కార్మికుల సమస్యలపై 23 రోజుల పాటు నిరసన దీక్షలను నిర్వహించారు. మాదుగుల, రోడవరం ఎమ్మెల్యేలు వచ్చి ముఖ్యమంత్రితో చర్చించి రైతుల, కార్మికుల వేతన బకాయిలను నెల రోజుల్లో చెల్లించేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారని అన్నారు. కానీ ఇప్పటివరకూ హామీ నెరవేర్చలేదన్నారు. ధర్నాలో పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొనాలని కోరారు. కార్యక్రమంలో చెరకు రైతులు సుందరపు గంగాధర్, కోమార వెంకటరమణ, సందారపు భాస్కరరావు, ధనమిశెట్టి అప్పారావు, కోమార నాగార్జున పాల్గొన్నారు.

## హోంమంత్రి వ్యక్తిగత విమర్శలు మానాలి

- వైఎస్సార్‌సీపీ జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలు లోదల సుజాత

మాట్లాడుతున్న వైఎస్సార్‌సీపీ జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలు లోదల సుజాత

అనకాపల్లి: హోం మంత్రి అనిత వ్యక్తిగత విమర్శలు చేయడం మానుకుని విలువలతో కూడిన రాజకీయం చేయాలని వైఎస్సార్‌సీపీ జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలు లోదల సుజాత తెలిపారు. స్థానిక రింగ్ రోడ్డులోని వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో సోమవారం ఆమె విలేకరులతో మాట్లాడారు. గత పాలనలో రాష్ట్ర వ్యాప్తంగా 30 వేల మంది మహిళా అర్హత్యమైనట్టు చెప్పిన వ్యక్తులు ప్రస్తుతం అధికారంలో ఉన్నారు కాబట్టి వారిని పట్టుకుని తీసుకురావాలని హితవు పలికారు. మాజీ సీఎం జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో ఎన్నీ వర్గ మహిళకు హోం మంత్రిగా ఇవ్వడంతోనే ఇవ్వుడు చంద్రబాబు ప్రభుత్వంలో అని తక్కు పదవి దక్కిందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 'వెన్నుపోటుకు రెండేళ్లు' పై నిర్వహించిన ర్యాలీలకు ప్రజలు స్వచ్ఛందంగా రావడం చూసి ప్రభుత్వంలో గుబులు పుట్టిందన్నారు. ఆ భయంతోనే తమ నాయకులపై వ్యక్తిగత విమర్శలు చేస్తున్నారన్నారు. మరోసారి మాజీ సీఎం జగన్‌మోహన్‌రెడ్డి, మాజీ మంత్రి గుడివాడ అమర్‌నాథ్‌పై హోంమంత్రి విమర్శలు చేసినట్టయితే వైఎస్సార్‌సీపీ ఆధ్వర్యంలో ఉత్తరాంధ్ర జిల్లాలు ఉద్యమాలకు సిద్ధంగా ఉన్నట్టు హెచ్చరించారు. వైఎస్సార్‌సీపీ హయాంలో తీసుకువచ్చిన కంచెనిలకు మాబిమీ పాలనలో శంకు స్థాపనలు చేస్తున్నారని, రాష్ట్రంలో కొత్తగా ఒక కంపెనీ వచ్చింది లేదని విమర్శించారు. పార్టీ రాష్ట్ర మహిళా విభాగం కార్యదర్శి పంచాడి పద్మ మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలకు రక్షణగా నిలబడే హోం మంత్రి రెచ్చగొట్టే విధంగా మాట్లాడడం మానుకోవాలని హితవు పలికారు. జిల్లా మహిళా విభాగం ఉపాధ్యక్షురాలు మరిపల్లి శోభ మాట్లాడుతూ రాష్ట్రంలో మహిళపై జరుగుతున్న లైంగిక వేధింపులపై హోంమంత్రి దృష్టి సారిస్తే బాగుంటుందన్నారు. సీఎం చంద్రబాబు ముగ్గురు పిల్లలను కంటే మూడో పిల్లకు రూ.30 వేలు, నాలుగో పిల్లకు రూ.40 వేలు ఇస్తామని చెప్పి ముందు 18 సంవత్సరాలు పైబడిన మహిళలకు నెలకు రూ.1500, తక్షణ వందనం పథకాలు పూర్తిస్థాయిలో అమలు చేయాలన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ జిల్లా మహిళా విభాగం ఎగ్జిక్యూటివ్ సభ్య రాలు గంటాల పార్వతిదేవి, జిల్లా ప్రధాన కార్యదర్శి సీతేపల్లి లక్ష్మి, అనకాపల్లి, కశింకోట మండలాల అధ్యక్షురాళ్లు పద్మకుమారి, తగరంపూడి నూకరత్నం ,పెందుర్తి నియోజకవర్గ మహిళా విభాగం అధ్యక్షురాలు తలాడి నరియా, పార్టీ సీనియర్ నాయకురాలు నీలకంట లక్ష్మి పాల్గొన్నారు.

## కుకింగ్ కార్మికుల పొట్ట కొట్టొద్దు

- ఏపీ మధ్యాహ్నం భోజన పథకం రాష్ట్ర అధ్యక్షురాలు వరలక్ష్మి డిమాండ్

విద్యాశాఖా జాయింట్ డైరెక్టర్ గంగాభవానికి వినతిపత్రం ఇస్తున్న గూనూరు వరలక్ష్మి

రోడవరం: రెండు దశాబ్దాలుకు పైబడి ఐదే జీవనాధారంగా బతుకుతున్న అనేక వేలమంది మహిళల కుటుంబాల పొట్ట కొట్టవద్దని ఆంధ్రప్రదేశ్ మధ్యాహ్న భోజన పథకం నిర్వాహకుల యూనియన్ రాష్ట్ర అధ్యక్షురాలు గూనూరు వరలక్ష్మి డిమాండ్ చేశారు. దీనిపై రాష్ట్ర జాయింట్ డైరెక్టర్ గంగాభవానికి వినతిపత్రం కూడా ఇవ్వడం జరిగిందని వరలక్ష్మి తెలిపారు. ఎటువంటి అదనపు లాభాపేక్ష లేకుండా సేవా దృక్పథంతో ప్రభుత్వం పాఠశాలల్లో వేలాది మంది మహిళలు మధ్యాహ్న భోజన పథకం నిర్వహణ చేస్తున్నారన్నారు. సుమారు 23 యేళ్లుగా ఇంత మంది మహిళలకు జీవనాధారంగా ఉన్న ఈ పథకాన్ని ప్రైవేటీకరిస్తే వేలాది మంది మహిళల కుటుంబాలకు వెతలు తప్పవని అన్నారు. వీటిలో ఒంటరి మహిళలెక్కే పూర్తిగా ఆధారమే ఉందన్నారు. పథకం ప్రైవేటీకరణ యోచన ప్రభుత్వం విరమించుకోవాలని ఆమె డిమాండ్ చేశారు.


సాక్షి కావలెను ఉద్యోగ అవకాశాలు

**JOBS URGENT**
A Multinational Company
Needs for VIZAG Branch
1. Office Manager (Gulf Return) Min 5 Years Exp.
2. Admin Manager (Retd./VRS) Exp in Office. Good Salary & Incentives
Cont : 98485 51846


## మహిళలను గౌరవించడం వైఎస్సార్‌సీపీ సంస్కృతి



చోడవరం పార్టీ కార్యాలయంలో మాట్లాడుతున్న వైఎస్సార్‌సీపీ చోడవరం నియోజకవర్గ నాయకులు

చోడవరం: మహిళలకు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎంతో గౌరవం కల్పించిందని, మహిళలను కించపరిచేలా మాట్లాడడం తమ పార్టీ విధానం కాదని ఆ పార్టీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి దొంతి రాంబాబు అన్నారు. జిల్లా మహిళా మంత్రిని మాజీ మంత్రి అమర్‌నాథ్ కించపరిచేలా మాట్లాడారంటూ రోడవరం ఎమ్మెల్యే కె.ఎస్.ఎస్.ఎస్ రాజు ఆరోపించడాన్ని వారు తీవ్రంగా ఖండించారు. రోడవరం వైఎస్సార్ సీపీ కార్యాలయంలో నియోజకవర్గంలోని ఉన్న ఆ పార్టీ ప్రధాన నాయకులంతా సోమవారం విలేకరులతో మాట్లాడారు. జిల్లా మహిళా మంత్రి మాజీ మంత్రులను నోటికి వచ్చినట్లు మాట్లాడడంపై అమర్‌నాథ్ స్పందించి, రాజకీయాల్లో గౌరవంగా వ్యవహరిస్తే మంచిదనే ఉద్దేశంలో అన్న వ్యాఖ్యలను ఎమ్మెల్యే రాజు వక్రీకరించడం మంచిదికాదన్నారు. హోంమంత్రి అనిత మాజీ మంత్రి అమర్‌నాథ్‌పై ఏకవచనంతో గౌరవం లేకుండా చేసిన విమర్శలు ఆ పార్టీ నాయకులకు గుర్తుకు రాలేనట్టు ఉందని రాంబాబు అన్నారు. మహిళలకు ఇవ్వాల్సిన ఏ ఒక్క పథకం పూర్తిగా ఇవ్వకుండా టీడీపీ ప్రభుత్వంలో మహిళకు సరైన గౌరవం ఇవ్వలేదన్నారు. గోవాడ రైతులకు రెండేళ్లుగా చెరకు బకాయిలు చెల్లించాల్సి ఉందని, రోడ్డు, పంతెనలు శిథిలమైపోయి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, వాటిపై ఎమ్మెల్యే రాజు దృష్టి సారిస్తే మంచిదన్నారు. సమావేశంలో వైఎస్సార్‌సీపీ రాష్ట్ర టీసీ సెల్ సంయుక్త కార్యదర్శి వల్లూరి నర్సింగరావు, యూత్ విభాగ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి రామచంద్రనాయుడు, జిల్లా యూత్ అధ్యక్షుడు పుల్లేటి వెంకటేష్, రాష్ట్ర వంటావర్తితాశ్ విభాగం సంయుక్త కార్యదర్శి బింగారాబు, మండల పరిషత్ అధ్యక్షురాలు గాడి కాసు, ఎస్సీసెల్ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి ప్రకాష్, రోడవరం పట్టణ అధ్యక్షుడు దేవరపల్లి సత్యమాజీ జెడ్పీటీసీ సూర్య నారాయణ, రైతు విభాగం జిల్లా అధ్యక్షుడు రాంబాబు, మండల రైతు విభాగం అధ్యక్షుడు శానాపతి సత్యారావు, పాల్గొన్నారు.

## మండుటెండలో అర్జీదారుల ఇక్కట్లు

- కొబ్బరి చెట్ల నీడలే సేదతీరిన వైనం
- సౌకర్యాలు లేక ముప్పుతిప్పలు
- పీజీఆర్ఎస్ అర్జీలు 573

ప్రైవేటు పాఠశాలల్లో ఉచిత సీట్ల విద్యార్థులకు న్యాయం చేయాలంటూ నిరసన చేస్తున్న తల్లిదండ్రులు

తుమ్మపాల: కలెక్టరేట్‌లో సోమవారం పీజీఆర్ఎస్ కార్యక్రమానికి జిల్లా నలుమూలల నుంచి అధిక సంఖ్యలో అర్జీదారులు తరలివచ్చారు. సుదూర ప్రాంతాల నుంచి మండుటిండలో వచ్చిన వీరికి కలెక్టర్ ఆవరణలో సేదతీరే చెట్టు దిక్కయ్యాయి. కొబ్బరి చెట్ల నీడలోనే సేదతీరారు. కనీస సౌకర్యాలు లేక ఇబ్బందులు పడ్డారు. కలెక్టరేట్ పీజీఆర్ఎస్ మందిరంలో జేసీ శౌర్యమాన్ పటేల్, ఇన్‌చార్జి డీఆర్వో వై.శ్రీనివాస్‌లతో కలసి కలెక్టర్ విజయ కృష్ణన్ వినతులను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి అర్జీని బాధ్యతగా తీసుకుని నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని అధికారులకు సూచించారు. ఈ వారం మొత్తం 573 అర్జీలు సమీకరయ్యాయన్నారు.

**ఉచిత వ్యవసాయ విద్యుత్ సరఫరాలో రూ.లక్షల్లో బిల్లులు**

వ్యవసాయ బోర్లకు ప్రభుత్వం అందిస్తున్న ఉచిత విద్యుతను దళిత వారిగా తొలగించి రైతులకు రూ.లక్షల్లో బిల్లులు మోపే విధంగా ఏపీ ఈపీడీసీఎల్ అధికారులు వ్యవహరిస్తున్నారని అనకాపల్లి, సబ్బవరం మండలాల్లో శంకరం, రేజాల, మొగలిపురం, గొల్లంపాలెం, అనకాపల్లి, కోరూరు పలు గ్రామాల వ్యవసాయదారులు పీజీఆర్ఎస్‌లో ఫిర్యాదు చేశారు. కేసీపీ ఉన్న వ్యవసాయ బోర్లకు విద్యుత్ సరఫరాను రైతులకు తెలియకుండా కేసీపీకి మార్చేసి ఆరు వేలుగా ఉన్న ఉచిత యూనిట్లను 3,600 యూనిట్లకు మార్చేశారని, నూతన వ్యవసాయ కనెక్షన్లకు రూ.లక్షల్లో వసూలు చేస్తున్నారని తక్షణమే కలెక్టర్ స్పందించి ఉచిత విద్యుత్ బకాయిలన్నింటినీ పూర్తిగా మాఫీ చేయాలని, విద్యుత్ శాఖలో అక్రమాలపై ఉన్నత స్థాయి సంతంత్ర విచారణ జరిపించి రైతులను కాపాడాలని కోరారు.

**స్త్రీ నిధి విద్యార్థుల నుంచి నగదు వసూళ్లు..**

ప్రైవేటు పాఠశాలల్లో ప్రభుత్వం కల్పించిన 25 శాతం ఉచిత సీట్ల భర్తీ ద్వారా సీట్లు పొందిన విద్యార్థుల నుంచి పాఠశాలల యాజమాన్యాలు యూనిఫాం ఫీజులు, పాఠ్యపుస్తకాలు, యూనిఫాం, స్టేషనరీ, అల్పాల్ కార్యకలాపాలు, డిజిటల్ ఆప్తిక్షేపన్‌ల కోసం భారీ మొత్తంలో డబ్బును దండుకుంటున్నారని, తక్షణమే విద్యా శాఖ అధికారులు జరిపిలేం చేసి చర్యలు తీసుకోవాలంటూ విద్యార్థుల తల్లిదండ్రులు కలెక్టరేట్‌లో ఫిర్యాదు చేశారు. మెటీరియల్ అర్పున్న వసూలు చేయడం చట్టవిరుద్ధమైన 'క్యాపిటేషన్ ఫీజు' కిందకు వస్తుందని, అనధికారిక మొత్తాలను వసూలు చేసినందుకు పాఠశాల యాజమాన్యంపై సెక్షన్ 13 కఠినమైన ద్రవ్య జరిమానాలను విధించాలన్నారు. అర్హికంగా వెనుకబడిన వర్గాల తల్లిదండ్రులపై అర్హిక భారాన్ని మోపకుండా 'ఉచిత పాఠ్యపుస్తకాలు, యూనిఫాంలు వంటి పిల్లల హక్కులను' పూర్తిగా కల్పించాలన్నారు. పాఠశాలలో ప్రతి పిల్లకు అయ్యే ఖర్చుల రీయింబర్స్‌మెంట్‌ను నేరుగా ప్రభుత్వం నుంచి క్లెయిమ్ చేయవలసి ఉంటుందన్నారు.

**ఎన్నీ కార్యాలయంలో 47 అర్జీలు**

అనకాపల్లి : ఎన్నీ కార్యాలయంలో సోమవారం పీజీఆర్ఎస్‌కు 47 అర్జీలు వచ్చాయి. ఎన్నీ తహసీన్ సిన్హా అర్జీలు స్వీకరించి వారి సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎన్నీ మాట్లాడుతూ ప్రజల సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. పీజీఆర్ఎస్‌కు 47 అర్జీలు వచ్చాయని, చట్ట పరిధిలో సమస్యలను వారం రోజుల్లో పరిష్కారానికి చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. భూ తగాదాలు, ఆర్థిక మోసాలు, ఆస్తి సంబంధిత వివాదాలు, కుటుంబ కలహాలు, భార్యాభర్తల మధ్య వివిధ పులు, పొర, శాంతిభద్రతలకు సంబంధించిన అంశాలపై అర్జీలు స్వీకరించడం జరిగిందన్నారు. ఎటువంటి రాజకీయ ఒత్తిళ్లకు లోనుకుండా కేవలం వాస్తవాల ఆధారంగా పారదర్శకంగా చట్టపరమైన చర్యలు చేపట్టడం జరుగుతుందని ఎన్నీ చెప్పారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ ఎల్.మోహన్‌రావు, ఎన్ఎ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.


**SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**
స్ట్రైక్ అసెట్స్ రికవరీ బ్రాంచ్, పరిపాలన కార్యాలయం, బాలాజీ నగర్, సిరిపురం అండ్రోడ్, విశాఖపట్నం

**ఇ-వేలం ద్వారా మెషినరీ అమ్మకం (ప్రూహెక్షన్ ప్రకారం)**

ఋణగ్రహీత: రామదూత్ అప్పరెల్ ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్, డి.నెం.30-83-19/1, కతిత అరోహన్ కాలనీ, పద్మపురి, విశాఖపట్నం - 530046. చోరత పరిసరాలు: రామదూత్ అప్పరెల్ ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్, గ్రౌండ్ ఎనిసి ఫ్లోర్, 3 మరియు 4వ అంతస్తు, గంధవరం గ్రామం, రోడవరం మండలం, విశాఖపట్నం - 531036. శ్రీమతి సిరిపెల్లెట్టి లక్ష్మి దేవి, మేనేజింగ్ డైరెక్టర్ : రామదూత్ అప్పరెల్ ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్, భర్త : శ్రీ సిరిపెల్లెట్టి పోతురాజు, డి.నెం.30-83-19/1, కతిత అరోహన్ కాలనీ, పద్మపురి, విశాఖపట్నం - 530046. చోరత రుణగ్రహీత: శ్రీమతి సిరిపెల్లెట్టి లక్ష్మి దేవి, మేనేజింగ్ డైరెక్టర్ : రామదూత్ అప్పరెల్ ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్, భర్త : శ్రీ సిరిపెల్లెట్టి పోతురాజు, గ్రౌండ్ ఎనిసి ఫ్లోర్, 3 మరియు 4వ అంతస్తు, గంధవరం గ్రామం, రోడవరం మండలం, విశాఖపట్నం - 531036. శ్రీ సిరిపెల్లెట్టి పోతురాజు, డైరెక్టర్ : రామదూత్ అప్పరెల్ ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్, తండ్రి: లేటు ఎన్. అప్పన్న, డి.నెం.30-83-19/1, కతిత అరోహన్ కాలనీ, పద్మపురి, విశాఖపట్నం - 530046. చోరత రుణగ్రహీత: శ్రీ సిరిపెల్లెట్టి పోతురాజు, డైరెక్టర్ : రామదూత్ అప్పరెల్ ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్, తండ్రి : లేటు ఎన్. అప్పన్న, గ్రౌండ్ ఎనిసి ఫ్లోర్, 3 మరియు 4వ అంతస్తు, గంధవరం గ్రామం, రోడవరం మండలం, విశాఖపట్నం - 531036. శ్రీమతి సిరిపెల్లెట్టి లక్ష్మి దేవి, మేనేజింగ్ డైరెక్టర్ : రామదూత్ అప్పరెల్ ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్, భర్త : శ్రీ సిరిపెల్లెట్టి పోతురాజు, డి.నెం.2-38ఎ, రామాలయం వీధి, చౌడువాడ, రోడవరం మండలం, అనకాపల్లి జిల్లా. శ్రీ సిరిపెల్లెట్టి పోతురాజు, డైరెక్టర్ : రామదూత్ అప్పరెల్ ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్, తండ్రి : లేటు ఎన్. అప్పన్న, డి.నెం.2-38ఎ, రామాలయం వీధి, చౌడువాడ, రోడవరం మండలం, అనకాపల్లి జిల్లా.

మెషినరీ వివరములు

| క్ర.సం. | అమ్మేవి వివరములు | నెం. |
|---|---|---|
| 1 | Eastman EC-3NL | 1 |
| 2 | Eastman 6297B" Straight Knife Cutting Machine | 1 |
| 3 | Hashima HP - 450 ms Fusing Press | 1 |
| 4 | Jack JK - 8560 WPL Sewing Machine with Complete set | 2 |
| 5 | Juki MS 1190MF - AA Sewing Machine with Complete set and std acc | 1 |
| 6 | Kansai DFB 1404 PSF Industrial Sewing Machine with Complete set and std | 1 |
| 7 | SGPB - 06 Duo Auto Seam Generator | 1 |
| 8 | SGVT 125 x 80 N Potable Vaccum Iron Table | 4 |
| 9 | ES - 300 Silver Star | 2 |
| 10 | ES - 300 Teflon Shoe | 2 |
| 11 | Juki DDL - 8100 EB - AAP Sewing Machines with Complete set | 30 |
| 12 | JUki DDL - 900 BSWBK - AA Sewing Machine with Complets set | 2 |
| 13 | Juki DLM5200ND-ACP Sewing Machine with Complete set | 1 |
| 14 | Juki M0616SDE430HE35/5M55A/KE10A Sewing Machine with Complete set and std acces | 2 |
| 15 | Juki LK-1903BNSS301/MC672KNN-AA4 Sewing Machine with Complete set | 1 |
| 16 | Juki LBH-1790ANS/MC602KN Sewing Machine with Complete set and std acc | 1 |
| 17 | Juki LK - 1900BNSS000/MC672K NN-AA4 Sewing Machine with Complete set and std acc | 1 |
| 18 | Line Centre Table of size 8x2x2.5 ft., | 10 |
| 19 | Stool Model ST 02 03 ft | 42 |
| 20 | Inspection Table 4x3x3 ft | 2 |
| 21 | Spreading Table 8.4" 1.8"09 mtr | 1 |
| 22 | END Line Checking Table | 1 |
| 23 | 62.5 Kva KOEL Green DG Sets with acoustic enclouser Engine No:T4- 8907 - 1820514 Altmo: LBS3K18C40764 Kirloskar | 1 |

రిజర్వు ధర : రూ.12,92,000/- ధరావత్తు : రూ.1,29,200/- బిడ్ పెంపుదల : రూ.10,000/-

ఇ-వేలం తేది : 08-07-2